www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 30 నవంబర్ 2024

5

చిత్తూరు

బంగారం భద్రమేనా..?

- రుణాలపై బ్యాంకు సిబ్బంది పర్యవేక్షణ శూన్యం
- ఈ ఘటనకు బాధ్యులెవరు..?
- ఆందోళనలో ఖాతాదారులు

ప్రభుత్వ బ్యాంకులు అంటే ప్రజలకు ఒక నమ్మకం. అలాంటి ప్రభుత్వ బ్యాంకుల్లో పనిచేసే సిబ్బంది, అధికారుల పర్యవేక్షణ, ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా రైతులు, ఖాతాదారులు అయోమయంలో ఆందోళన గురవుతున్నారు.

ప్రజాశక్తి- యాదమరి

యాదమరి బ్యాంకులో 4100 మంది ఖాతాదారులు కోట్ల రూపాయల విలువైన బంగారు రుణాలు పెట్టుకుని ఉన్నారు. బ్యాంకులో పనిచేస ప్రైవేట్ అప్రైజర్ రూ.40 లక్షల విలువైన నకిలీ బంగారం పెట్టుకుని నెలలు గడుస్తున్న బ్యాంకు గోల్డ్ ఆఫీసర్ బ్యాంక్ అధికారులు దీనిపై పర్యవేక్షణ తనిఖీ శూన్యం. అయితే పై స్థాయి బ్యాంకు అధికారులు ఉన్నట్టుండి బ్యాంకులో తనకా పెట్టిన గోల్డ్ రుణాలను తనిఖీ చేయడంతో అసలు విషయం బయటపడింది. యూనియన్ బ్యాంకులు బంగారు రుణాలు పొందే ఖాతాదారులకు అప్పుడప్పుడు గోల్డ్ రుణమేళాలో 30పైసల వడ్డీ అందిస్తారు. బ్యాంకులో పని చేసే అప్రైజర్ ఇదే అదునగా చూసి 'మీకు 30 పైసలు వడ్డీతో రుణాలు పెట్టిస్తాను రేపు మీ అకౌంట్‌లో డబ్బులు వేస్తానని' బ్యాంకుకు వచ్చిన సుమారు 20 మంది వరకు బంగారు రుణం కోసం వచ్చిన ఖాతాదారులకు రసీదులు ఇచ్చాడు.. వారి వద్ద తీసుకున్న బంగారాన్ని తీసుకొని బ్యాంకులో పెట్టినట్టు రసీదులు ఇచ్చాడు. రసీదులు ఇచ్చేటప్పుడు గోల్డ్ ఆఫీసర్ పర్యవేక్షణ ఎందుకు చేయలేదు.. బ్యాంక్ అధికారులకు తెలుసా..

బ్యాంకు ఎదుట ఖాతాదారులు

ఖాతాదారులు గత పది రోజులుగా తిరుగుతున్న బ్యాంక్ అధికారులు వారికి నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. ఖాతాదారులు బ్యాంకు సిబ్బందిని నిలదీస్తే బంగారు లేదని దీనిపై పూర్తిస్థాయిలో బ్యాంకు ఆడిట్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని త్వరలో మీ నగలు మీకు అందిస్తామని కబుర్లు చెబుతున్నారు. గత వారం రోజులుగా యాదమరి యూనియన్ బ్యాంకులో జిల్లా కేంద్రం నుంచి బ్యాంకు అధికారులు ఆడిట్ చేస్తూ ఇందులో ఎంత మేరా బంగారు నగలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలిస్తున్నారు. పూరిస్థాయిలో ఆడిట్ చేస్తే తప్ప ఎంత మేరకు అవకతవకలు జరిగాయన్న విషయాలు తెలుస్తాయని అధికారులు అంటున్నారు.

సాధారణంగా బ్యాంకుల్లో బంగారంపై రుణం పొందాలంటే బ్యాంకులో పనిచేసే గోల్డ్ ఆఫీసర్ ప్రైవేటు వ్యక్తి గోల్డ్ అప్రైజర్ ఇరువురి పర్యవేక్షణలో గోల్డ్‌లోన్ ఇస్తారు. గోల్డ్ లోన్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఖాతాదారులు తీసుకెళ్లిన బంగారంను అప్రైజర్ మేలిమి బంగారమా కాదా అని సరి చూస్తాడు. బంగారం ఎన్ని గ్రాములు, ఎంత తూకం, ఎంత డబ్బు ఇవ్వాలనేది గోల్డ్ ఆఫీసర్ పర్యవేక్షణలో నిర్ధారించి మతింపు వేస్తారు. బంగారంకు విలువ నిర్ధారణ సర్టిఫికెట్ మాత్రమే అప్రైజర్స్ సంతకం చేసి ఇస్తారు. బ్యాంకులో నగలు పెట్టిన లోన్ నెంబరు మొత్తం తూకం ఎంత అమౌంట్ పెట్టారు. తేదీ సంతకం, అన్ని కార్డులు రాసి గోల్డ్ ఆఫీసర్ సంతకం పెట్టిన తర్వాతే ఖాతాదారులకు రసీదు అందిస్తారు . అటు తరువాత లోన్ అకౌంట్ క్రియేట్ చేసి డబ్బులు ఖాతాదారులకు చెల్లిస్తారు. ఈ తథాంగమంతా బ్యాంకు సిబ్బంది గోల్డ్ ఆఫీసర్ పరిరక్షణలోనే జరగాలి. అయితే యాదమరి యూనియన్ బ్యాంక్‌లో మాత్రం రూ.40 లక్షల విలువైన తక్కువ నాణ్యత గల నగలను అప్రైజర్ పెట్టి బినామీ పేర్లతో స్వాహా చేశాడని పోలీసులకు బ్యాంకు సిబ్బంది ఫిర్యాదు చేశారు. పర్యవేక్షణ చేయాల్సిన బ్యాంకు సిబ్బంది తమకు ఏమి సంబంధం లేనట్టుగా అంతా అప్రైజరే వీటి కారణమని చేతులెత్తేశారు.

యాదమరి బ్యాంకులో 4100 మంది ఖాతాదారులు ప్రతిరోజు తమ బంగారు ఉందా లేదా అని బ్యాంకు వద్దకు వచ్చి విచారణ చేసుకుంటున్నారు. బ్యాంకు అధికారుల పర్యవేక్షణ తప్పిదం కారణంగా ఖాతాదారులను యాదమరి బ్యాంక్ అధికారులు తీవ్రఇబ్బందులకు ఆందోళన గురిచేస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు రైతులు కోరుతున్నారు.



బంగారు నగల వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఖాతాదారులు

ఈ ఫోటోలోని ఆమె పేరు చిత్ర. ఈమె యాదిమరి మండలం కొటాలం గ్రామం తమ కుటుంబాల అవసరాల కోసం ఈనెల 13వ తేదీ 47 గ్రాముల బంగారం యాదమరి యూనియన్ బ్యాంకు డబ్బులు కావాలని వెళ్ళింది. అయితే యూనియన్ బ్యాంకు సిబ్బంది, గోల్డ్ అప్రైజర్, ఆమె బంగారం తీసుకొని బ్యాంకు స్లిప్పుతో రసీదు ఇచ్చి మరుసటి రోజే మీ అకౌంట్లో డబ్బులు పడతాయని పంపించారు. రెండు రోజులుగా డబ్బులు పడకపోవడంతో అప్పటి నుండి బ్యాంకు వద్ద 15 రోజులుగా తిరుగుతూనే ఉన్నా అకౌంట్‌లో డబ్బు వేయలేదని బ్యాంక్ అధికారులను అడుగుతుంటే.. మీ నగలు ఈ రోజు, రేపు తీసి ఇస్తామని బ్యాంక్ అధికారులు చెబుతూనే ఉన్నారు..


UNION BANK OF INDIA
YADAMARI Branch
ANNEXURE / ACKNOWLEDGMENT SLIP
Ag. GL/GL No. | SB A/c
Name of the Loanee
Loan Amount | @ P.No.
Sanction Date | Due Date

Sl. No.	ORNAMENTS PLEDGED	No's	Gross Wt.	Net Wt.

Signature of Borrower | Branch Manager

జీవో 117 రద్దుతోనే..

ఊరి బడులకు ఉపశమనం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు నెత్తి నోరు కొట్టుకున్నా విద్యారంగంలో మార్పులు.. మెరుగైన విద్య అంటూ గత ప్రభుత్వం జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తూ 250 మీటర్ల పరిధిలో ఉన్న 3, 4, 5 తరగతులను విలీనం చేసింది. ఇందు కొసం జీవో నెంబర్ 117ను తీసుకొచ్చింది. ఈ జీవో వల్ల ప్రాథమిక విద్య భ్రష్టు పట్టడంతో పాటు విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదముందంటూ ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేశాయి. ఉపాధ్యాయ సంఘాల ఆందోళనలు లెక్కిచేయని ప్రభుత్వం తన పంతాన్ని నెగ్గించుకుంది. విలీన పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థులకు రవాణా ఛార్జీలు ఇస్తామని, మెరుగైన విద్య అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు మభ్యపెట్టింది. ఈ క్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 250 మీటర్ల పరిధిలో ఉన్న 576 ప్రాథమిక పాఠశాలలు విలీనం చేశారు. కాలం గడిచే కొద్ది ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు నాడు ఎందుకు 117 జీవోను తీవ్రంగా వ్యతిరేకించారో నేడు తేటతెల్లమౌతోంది.

117 జీవో రద్దుపై తిక్కమక్క..

117 జీవో రద్దుపై కూటమీ ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల నేతలతో చర్చలు జరిపింది. ఈ మేరకు విజయవాడలో ఉపాధ్యాయ రాష్ట్ర నాయకులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి చర్చలు జరిపారు. జీవో వల్ల కలిగిన అనర్థాలను అడిగి తెలుసుకున్నారు. విలీన పాఠశాలల వల్ల ఆ ప్రాంతాల్లోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించాల్సి వచ్చింది. గత నాలుగు సంవత్సరాల్లో ఒక్క చిత్తూరు జిల్లాలోనే 10 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రాథమికవిద్యను అభ్యశిస్తున్న విద్యార్థులు ప్రైవేట్ బడుల్లో చేరిన్నట్లు సమాచారం. ఇలా ఉంచితే మన ఊడి ప్రాథమిక బడులు వందల సంఖ్యలో మూతపడ్డాయి. మూతబడ్డ పాఠశాలల్లోని విద్యార్థులను సమీపాల్లోని పాఠశాలలకు బదిలీ చేయబడ్డారు. వీలిన ప్రాథమిక పాఠశాలలు పోను మిగిలిన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగా తగ్గింది. 117 జీవోతో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగింది. మొత్తంగా చూస్తే జీవో 117 ప్రాథమిక విద్యావ్యస్థను భ్రష్టుపట్టించిందనే చెప్పక తప్పదు.

జీవో రద్దుతోనే పునర్జీవం..

117 జీవో రద్దుతోనే ప్రాథమిక పాఠశాలలకు పునర్జీవం వస్తుందని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. మన ఊరి బడులు బాగుపడ్డంతో పాటు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు నైతిక విలువలు, సృజనాత్మక విద్య అందుతుందంటున్నారు. బడిఈడు పిల్లలకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని భవిష్యత్తు చదువులకు పునాదులు వేసే ప్రాథమిక విద్య ఎంతో కీలకమని ప్రాథమిక బడుల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహించి భర్తీ చేయాలని కోరుతున్నారు. ఈ దిశగా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం కృషి చేయాలని కోరుతున్నారు.

రద్దు పై స్పష్టత ఇవ్వాలి

- జివి.రమణ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

జీవో 117 రద్దుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. జీవో రద్దు కోరుతూ ఉపాధ్యాయ సంఘాలు సుదీర్ఘ పోరాటం నిర్వహించాయి. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీ నాయకులు 117 జీవో రద్దు చేస్తామని, డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల జీవో రద్దుపై విద్యాశాఖ కార్యదర్శి ఉపాధ్యాయ సంఘాల నేతలతో చర్చలు జరిపి అభిప్రాయాలు తీసుకున్నారు. జీవో రద్దుపై స్పష్టత ఇస్తే బాగుంటుంది.

29 నుంచి ఎంఎస్ఎంఈల సర్వే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎంఎస్ఎంఈల పని తీరును మెరుగుపరచడం, అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ అనే స్కీమును ప్రకటించిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ అనే స్కీమును ప్రకటించిందని, ఈ ర్యాంప్ లోని ఒక అంశమైన ఎంఎస్ఎంఈల ఫార్మలైజేషన్‌లో భాగంగా రాష్ట్రంలోని అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేయడం కోసం ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా నవంబర్ 29న జారీ చేసిందని, ఈ సర్వే ద్వారా తయారీ, సేవ, వాణిజ్య రంగాలలో అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేసి వాటిని డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లోనికి తీసుకు వచ్చి ఏపీ ఎంఎస్ఎంఈ వన్ పోర్టల్‌ను అనుసంధానించడం, నమోదు కాని వ్యాపారాలను ఉద్యమ్, ఉద్యమ్ అసిస్ట్‌లో నమోదు చేయడంను ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సర్వే కోసం ఎంఎస్ఎంఈ సర్వే అండ్ సపోర్ట్ అనే మొబైల్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సచివాలయం సిబ్బంది, పట్టణ ప్రాంతాల్లో పట్టణ సచివాలయం సిబ్బంది ఈ సర్వేని ఈనెల 29 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు చేస్తారని, ఈ-సర్వే ద్వారా రాష్ట్రంలోని అన్ని ఎంఎస్ఎంఈల డేటాను సేకరించడం జరుగుతుందన్నారు. వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక నైపుణ్యాలను అభివృద్ధి పరచటం మొదలైన సేవలను ఎంఎస్ఎంఈలకు అవగాహన శిబిరాలను నిర్వహించి ఉద్యం, ఉద్యం అసిస్ట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారని, ఇలా ఉద్యం, ఉద్యం అసిస్ట్ చేయడం ద్వారా వివిధ రకాల ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందేందుకు అర్హులు అవుతారని, బ్యాంకు రుణ సదుపాయాలు సులభతరం అవుతాయని తెలిపారు. ఎంఎస్ఎంఈల చెల్లింపుల ఆలస్యంను సమాధాన్ పోర్టల్‌తో అనుసంధానించడం ద్వారా తగ్గించవచ్చని, ఎంఎస్ఎంఈ అసోసియేషన్స్, ఇతర పరిశ్రమల అసోసియేషన్స్, సేవా రంగం, వాణిజ్య రంగాలు సర్వే టీమ్‌కు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఏనుగులు మరణించకుండా చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అటవీ ప్రాంతంలో ఏనుగులు విద్యుత్ తీగల కారణంతో మరణించకుండా ప్రమాదాలను నివారించేందుకు అటవీ శాఖ, విద్యుత్‌శాఖ సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా అటవీశాఖ అధికారులు, ఏపి ఎస్‌పిడి సిఎల్ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ట్రాన్స్ఫార్మర్ల షిఫ్టింగ్‌కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ ప్రాంతాలు కలిగిన బంగారుపాళ్యం, పలమనేరు, బైరెడ్డిపల్లి, గంగవరం, పెద్దపంజాణి, వి.కోట, పులిచెర్ల, కుప్పం మండలాల్లో 491 ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయని, ఈ ట్రాన్స్ఫార్మర్ల వల్ల అటవీ, వన్య జంతువులకు ప్రాణహాని పొంచివుందని, ట్రాన్స్ఫార్మర్లు వల్ల అటవీ, వన్య జంతువులకు ప్రాణహాని కలిగించే విధంగా వుంటే వాటిని జంతు నిర్మానుష్య ప్రాంతాలను గుర్తించి వాటిని స్థానమార్పిడి చేయాలని విద్యుత్ శాఖ, అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. స్థాన మార్పిడి చేసేందుకు అటవీ విద్యుత్ శాఖలు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి అందుకు సంబందించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. డిఎఫ్ఓ భరణి, ఏపి ఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ ఇస్మాయిల్, ఈఈ జగదీష్, డిఈ, ఎఈ పాల్గొన్నారు.

అటవీ శాఖ అధికారులు సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

సవాళ్లకు పరిష్కారాలను చూపుతున్న రైతులు

- కుప్పంలో అంతర్జాతీయ బృందం పర్యటన
- ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి- కుప్పం టౌన్

ఆంధ్రప్రదేశ్‌లో ఆగ్రో ఎకాలజీ, వాతావరణ, ఆహారం, ఆరోగ్య సవాళ్లకు పరిష్కారాలను చూపుతున్నారని అంతర్జాతీయ వ్యవసాయ ప్రతినిధులు ప్రశంసించారు. శుక్రవారం ప్రకతి వ్యవసాయ విధానాలపై 20 దేశాలకు చెందిన 51మంది అంతర్జాతీయ ప్రతినిధులు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో పర్యటించి వేర్వేరు ప్రకతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఆగ్రో ఎకాలజీలో జరుగుతున్న నూతన పరిజ్ఞానాన్ని పరిశీలించే క్రమంలో భాగంగా వాతావరణంలో వస్తోన్న మార్పులు, ఆహార భద్రత, ఆరోగ్యం తదితర అనేక సవాళ్ళకు సమాధానంగా రాష్ట్రంలో ప్రకతి వ్యవసాయం అమలు చేయడం ప్రశంసనీయమని అంతర్జాతీయ ప్రతినిధుల బందం ప్రశంసించింది. రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య ప్రకతి వ్యవసాయం రూపొందించిన ప్రకతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు ప్రపంచంలో మరెక్కడా చూడలేదని, అనేక సవాళ్లను అధిగమించేలా ఈ సూత్రాలు ఉన్నాయని, ఈ సూత్రాలు ప్రపంచానికి ఎంతో అవసరమని అంతర్జాతీయ ప్రతినిధులు తెలిపారు. పనామా, బ్రెజిల్, గాంబియా, దక్షిణ కొరియా, ఇండోనేషియా, నెదర్లాండ్స్ తదితర దేశాల నుంచి ఆగ్రో ఎకాలజీ నిపుణులు, పరిశోధకులు, రైతు నాయకులు, వ్యవసాయ నిపుణులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. అనంతరం కుప్పం మండలంలోని సీగలపల్లి, అంకిరెడ్డిపల్లి, సింగా సముద్రం, జీడిమాకులపల్లి గ్రామాలలో పర్యటించి వేర్వేరు ప్రకతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఏపీసీఎన్ఎఫ్ రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చక్రాల చంద్రశేఖర్ మునిరత్నం, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ మురళీకష్ణ, జిల్లా మేనేజర్ వాసు, రైతు సాధికార సంస్థ అధికారులు రాము, భాగ్యలక్ష్మి, సురేష్, జిల్లా స్థాయి మేనేజ్మెంట్ ప్రొఫెషనల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న అధికారులు, విదేశీయులు

ఒక రోజు ముందే పింఛన్లు..

- రూ.113.31 కోట్లు పంపిణీ: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

డిసెంబర్ నెలకు సంబంధించిన ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు ఒకరోజు ముందుగానే 30 శనివారం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ ప్రభుత్వసెలవు కావడంతో నవంబర్ 30వ తేదీన పింఛన్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన నేపథ్యంలో 30న ఉదయం 6 గంటలకు పింఛన్లు పంపిణీ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు డిసెంబర్ మాసంలో 2,67,936 మంది లబ్ధిదారులకు సుమారు రూ.113.31కోట్లు పంపిణీ చేయనున్నామని తెలిపారు. నవంబర్ 30న సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు అందజేయడం జరుగుతుందని, లబ్ధిదారులందరూ ఇంటివద్దనే ఉండి పెన్షన్లు తీసుకోవాలని, సచివాలయ కార్యాలయానికి వెళ్ళవలసిన అవసరం లేదని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పకడ్బందీగా జరగాలని, పెన్షన్ల పంపిణీ ని మండలస్థాయిలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

నూతన ఈవో గా పెంచల కిషోర్

ప్రజాశక్తి- ఐరాల

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఈవోగా పెంచల కిషోర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. పెంచల కిషోర్ గతంలో చిత్తూరు ఆర్డీవోగా, జడ్పీ సీఈఓగాను విధులు నిర్వహించారు.

వరసిద్ధుని సేవలో సిసిఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారిని శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రటరీ ముత్యాలరాజు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. సూపరింటెండెంట్ వాసు, ఐరాల ఎమ్మార్వో, కాణిపాకం ఎస్ఐ, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి ఉన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

పజాశక్తి- చిత్తూరు అర్బన్: విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ప్రముఖ వైద్యులు దుర్గాప్రసాద్, ప్రభుత్వ సీనియర్ అడ్వకేట్ చంద్రశేఖర్, ప్రముఖ ఆడిటర్ కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం చిత్తూరు నగరంలోని శ్రీకాంత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నాయకత్వ లక్షణాలపైన విద్యార్థులకు ఏపీ ఉమెన్స్ ట్రైవ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం చెప్పినట్టు విద్యార్థులు కలలు కనాలి వాటిని సాకారం చేసుకోవాలన్నారు. దీనికిగాను విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. సంస్థ అధ్యక్షురాలు రషీదా, ప్రభుజ్యోతి పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీడని.. ప్లాస్టిక్ భూతం..

- యథేచ్ఛగా పాలిథిన్ కవర్ల అమ్మకం
- క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని అంటున్న వైద్యులు
- పట్టించుకోని అధికార యంత్రాగం

ప్రజాశక్తి- విజయపురం (నగరి):

మానవుని జీవితంలో ప్లాస్టిక్, పాలిథిన్ క్యారీ బ్యాగుల వాడకం బాగా పెరిగిపోయింది. ఫలితంగా నేడు ప్రజలు వాతావరణం కాలుష్యం వల్ల వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారు. ప్రభుత్వం పలురకాల ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకూడదంటూ నిషేధిస్తూ ప్రకటనలు చేసినా, చట్టాలు తీసుకొచ్చినా అధికారుల పర్యవేక్షణ లోపం వలన అవి అమలు కావడం లేదు. నేటికీ వ్యాపారులు వాడుతున్న ప్లాస్టిక్ కవర్లే దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

ప్లాస్టిక్, పాలిథిన్ క్యారీ కవర్లు వాడడం వలన మన ఆరోగ్యాన్ని మన చేతులారా పాడు చేసుకుంటున్నాం. రోడ్డు పక్కన అమ్మే పానీపూరి నుంచి పెద్ద హోటల్ వరకు ఏ వస్తువును ఇంటికి తీసుకుపోవాలన్నా క్యారీ బ్యాగులనే ఆశ్రయిస్తున్నారు. ప్రధానంగా మున్సిపల్, పట్టణలలో నేటికి ప్రతిషాపుల్లో, చిన్నచిన్న వ్యాపారలు బండ్లపై యథేచ్ఛగా పాలిథిన్ క్యారీ బ్యాగులను వినియోగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వీటి వాడకం వలన పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని తెలిసినప్పటికీ ప్రతి ఒక్కరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. అధికారులతోపాటు ప్రజలు పాలిథిన్ కవర్ల వాడకంపై ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కొందరు వైద్యులు, నిపుణులు తెలిపారు.

క్యాన్సర్ వ్యాధి సోకే ప్రమాదం..

పాలిథిన్ క్యారీ బ్యాగుల్లో క్యాన్సర్ కారక రసాయన పదార్థం కార్సినోజెన్స్ ఉంటుంది. ఈ పదార్థం మనం తీసుకెళ్లే వస్తువులో చేరిపోతుంది. ఆ ఆహారం పదార్థాలు తినడం వలన ఎంతోకొంత మన శరీరంలో క్యాన్సర్ కణాలు తయారవుతాయని వైద్యులు చెబుతున్నారు. ఇరవై మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉండే వాటిని వినియోగిస్తే క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువని వైద్యాధికారులు తేల్చి చెబుతున్నారు. అంతేకాకుండా ప్రజల ఆరోగ్యాలతో పాటు ప్రకృతిలో గాలి, నీరు, మట్టి వంటివాటికి ఈ పాలిథిన్ కవర్ల వలన తీవ్ర ముప్పు ఏర్పడుతుంది. ప్రజలు వాడి పడవేసిన క్యారీ సంచులు నుంచి ప్రమాదకరమైన డయాక్సిన్ విడుదలై శ్వాస కోసం వ్యాధులు వచ్చే అవకాసం ఉంది. ఈ వ్యర్థాలు ఎక్కువ కాలం అలాగే ఉండడం వలన ప్రజలకు పలు రకాలు జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది.

ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి..

పాలిథిన్ కవర్లు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విసృత్తంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్య చేయాల్సిన అవసరం అధికారులపై ఉంది. అయితే ఇది పట్టణ, మండల, గ్రామస్థాయిలో ఎక్కడ అమలు కావడం లేదు. పాలిథిన్ క్యారీ బ్యాగుల్లో తీసుకెళ్లే వస్తువులు, ఆహారం పదార్థాలు తినడం వలన కలిగే ఆరోగ్యం, పర్యావరణపరమైన నష్టాలపై కరపత్రాలు ముద్రించి ప్రచారం చేయడం లేదని కొందరు విమర్శిస్తున్నారు. వీటి నియంత్రణకు అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదన్న వాదన కూడా వినిపిస్తున్నాయి.

టీడీపీ సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని బుక్కాపట్నం గ్రామంలో టిడిపి సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పలువురు పార్టీ సభ్యత్వాన్ని పొందారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమ నాయుడు, స్వామిదాస్, శ్రీధర్ యాదవ్, దేవ సుందరం, వెంకటేష్, బాబు నాయుడు, మోహన్ నాయుడు, పట్టాభి రెడ్డి, వినాయకం, హరి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం పరిశీలన

అంగన్వాడీ పిల్లలతో ముచ్చటిస్తున్న కడా పీడీ

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని సోడిగానిపల్లి పంచాయతీలో అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం కడా పీడీ వికాస్ మరమత్ పరిశీలించారు. అక్కడ పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నారా.. లేదా అన్న విషయాలను ఆరాదీశారు. పిల్లలతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బాబు నాయుడు, మునుస్వామి శెట్టి, బాలచంద్ర, పాపన్న, మూర్తి, మండల అధికారులు పాల్గొన్నారు.

బోరు మోటర్‌కు మరమ్మతులు

మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని ఎం కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న కార్వేటి రామనగరం గ్రామంలో బోరు మోటారు మరమ్మతులకు గురైంది. స్పందించిన సర్పంచ్ చంద్రమౌళి (రాజారెడ్డి) శుక్రవారం మోటర్‌కు మరమ్మతులు చేయించారు. గ్రామానికి నీటి సమస్య పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఒక్కసారి.. ఆ సార్ పేరు.. చెప్పండయ్యా!

- పత్తాలేని ఆర్ అండ్ బి ఏఈ
- ఆయనెవరో తెలియదంటున్న మండల అధికారులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని ప్రధాన మార్గాల్లో గుంతలు ఏర్పడి.. కంకర తేలి పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి లింక్ రోడ్డుల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. ఒక వాహనాన్ని మరో వాహనం తొలిగి వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. మరికొన్ని చోట్ల రోడ్డుకు ఇరువైపులా కోతకు గురైంది. పట్టించుకొనే వారు లేక.. అధికారులు ఎవరో తెలియక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం గుంతలు పూడ్చాలని నిధులు మంజూరు చేసి ఆ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

ఫోన్ కలవదు.. మండల మీట్‌కూ రారు!

గతంలో ఉన్న అధికారి ఫోన్ నెంబర్‌కు సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫోన్ కలవడం లేదని మండల అధికారులు, సిబ్బంది చెబుతున్నారు. కనీసం మూడు నెలలకోసారి నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశానికి హాజరుకావడం లేదని ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది చెబుతున్నారు. సంబంధిత శాఖకు సమాచారం ఇస్తున్న అటునుంచి స్పందన లేకపోయిందని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆర్‌అండ్‌బీ ఏఈని నియమించి మండలంలోని సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుకుంటున్నారు.

ఆ సార్ ఎవరో తెలియక!

ప్రతి మండలానికి లేదా రెండు మండలాలకు ఒకరు ఇన్‌ఛార్జ్‌గా అవసరానికి తగ్గట్టు ఆర్ అండ్ బి ఏఈలు ఉంటారు. 25గ్రామ పంచాయతీలు, మూడు నగరాలకు ప్రధాన రహదారులున్న వెదురుకుప్పం మండలానికి ఆర్ అండ్ బి ఏఈ ఎవరన్నది అంతుపట్టడం లేదు. మండల అధికారులు ఎవరిని సంప్రదించినా ఏఈ ఎవరన్నది తమకు తెలియదని చెబుతున్నారు. ఆ సార్ ఎవరన్నది అటు ప్రజలకు తెలియక.. ఇటు ప్రజా ప్రతినిధులకూ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి-తవణంపల్లి: మామిడిలో సస్యరక్షణ చర్యలు అవసరమని ఉద్యానశాఖ జిల్లా అధికారి మధుసూదన్‌రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని అరగొండ గౌరీ శంకర కళ్యాణ మండపం వద్ద శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మామిడిలో ప్రధాన సమస్యలు తేనె మంచు, తామర, పండు ఈగ, అంత్రాక్నోస్, బూడిద తెగులు నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్యం, వినియోగించాల్సిన మందులు అలాగే విడతల వారీగా పిచికారీ చేయాల్సిన మందులు గురించి రైతులకు వివరించారు. కవర్లు కట్టడం ద్వారా పంట అధికంగా నాణ్యతతో మంచి దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉద్యాన కళాశాల కీటక శాస్త్రవేత్త రామయ్య, ఎపిఎంఐపి పీడీ బాల సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్ మల్లు దొరై, జెడ్పీటీసీ భారతి మధు కుమార్, ఉద్యాన అధికారి సాగరిక, వ్యవసాయ అధికారి ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఆరోగ్యశ్రీలో మంచి సేవలు

- జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్

ఆరోగ్యశ్రీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డాక్టర్ సుదర్శన్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రజలకు ఆరోగ్యశ్రీలో మంచి సేవలు అందిస్తున్నట్టు జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను, ఆరోగ్యశ్రీ కేంద్రాన్ని, 108 వాహనాన్ని తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వైద్యం ప్రభుత్వం ఉచితంగా అందించేందుకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిందని, పలు వ్యాధులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. దీని ద్వారాఎంతోమంది వ్యాధిని నయం చేసుకున్నారని వివరించారు. ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చిన పథకం ఆరోగ్యశ్రీ అని, అదే విధంగా అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి చేర్చేందుకు 108వాహనం ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర అనిత, 108 సిబ్బంది కృష్ణమూర్తి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

క్రీడాకారులతో హెచ్‌ఎం, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని టిడిపి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలి కోరారు. మండలంలోని హైస్కూల్లో జోనల్ క్రీడలలో భాగంగా శుక్రవారం కబడ్డీ క్రీడాకారులను పోటీలో తలబడ్డానికి హెచ్‌ఎం, నేతలు కలిసి టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. సీనియర్ బాల బాలికలు 10వేర్వేరు టీంలు, జూనియర్ బాలురు 9టీంలు, జూనియర్ బాలికలు నాలుగు టీములు ఈ పోటీలకు హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు సంపత్, నర్సింహులు నాయుడు, శాంతకుమార్, హెచ్‌ఎం రాజేంద్ర నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ సుధాకర్, పీడీ ఉదయ్ కుమార్, రిటైర్డ్ పీఈటీ కంబర్ అలీ, పలువురు పాల్గొన్నారు.

జగన్‌వి అన్నీ ఆర్థిక నేరాలే..

ప్రజాశక్తి-శాంతిపురం: గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో జగన్ చేసిన ఆర్థిక నేరాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ గౌనివాని శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు నిదర్శనం కడప విమానాశ్రయం అభివృద్ధి పనుల పేరిట ఈ పనులు చేపట్టిన ఏపీఐఐసి ఎనర్జీ, ఆర్థిక శాఖకు తెలియకుండా పిఎవో సుమారు రూ.165కోట్లును ఏపిఐఐసీ బ్యాంకు ఖాతాకు మళ్లించింది పేర్కొన్నారు. ఏపీఐఐసీ ద్వారా ఆ డబ్బు తాడేపల్లి బ్యాలెన్స్‌కు చేరినట్లు వైసీపీలో చర్చనీయాంశంగా మారిందని ఆయన తెలిపారు. పాలనాపరమైన నిబంధనలను, అనుమతులను ఉండకుండా ఇస్తారాజ్యాంగా దుర్వినియోగంకు పాల్పడినట్లు వివరించారు. జగన్ చేసిన అక్రమాలను టీడీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు వదిలిపెట్టేది లేదని అయన స్పష్టం చేశారు.

'మీకు తెలుసా' హెచ్‌ఐవి

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం పట్టణంలోని ఒసాండ్ ఆవరణంలో హెచ్‌ఐవి పట్ల అవగాహన కార్యక్రమాన్ని కోర్ ప్రతినిధులు నిర్వహించారు. హెచ్‌ఐవి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హెచ్‌ఐవి పాజిటివ్ ఉన్న వారిని చులకనగా చూడకూడదని తెలిపారు. 'మీకు తెలుసా' హెచ్‌ఐవి కార్యక్రమాన్ని ఉద్దేశించి కోర్ ప్రతినిధి ప్రవీణ మాట్లాడుతూ హెచ్‌ఐవి పట్ల మీరు తెలుసుకొని మీ చుట్టుపక్కల వాళ్లకి అవగాహన కల్పించాలని అన్నారు. 1097, హెచ్‌ఐవి యాక్ట్ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ సుమలత, శివరంజని, కమలదీవేన, చాందిని, దినేష్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

'నాణ్యమైన భోజనం వడ్డించాలి'

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఏడీ దేవరాజులు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని కేజీబీవీ అడిషనల్ డైరెక్టర్ సి దేవరాజులు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఇంద్రాణితో కలసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వడ్డించారో లేదో పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం స్టాక్ రిజిస్టరు తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారం స్టోర్ రూమ్‌లో వస్తువులను పరిశీలించారు. అన్ని సక్రమంగా నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలు బాగున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, సీఆర్‌పీ, సిబ్బంది పాల్గొన్నారు.

రెస్కో.. తాగునీటికి ఎంత రిస్కో!

నీటి బిందెలను తీసుకెళ్తున్న రెస్కో సిబ్బంది

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం రెస్కో కార్యాలయంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. కుప్పం నియోజకవర్గ కేంద్రంలో రెస్కో కార్యాలయం గత రెండు దశాబ్దాల నుంచి నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యాలయంలో వందలాది మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుంటారు. ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు వినియోగదారులు, నిత్యం కార్యాలయం వద్దకు తమ పనులు ముగించుకోవడానికి వచ్చి వెళుతుంటారు. విద్యుత్ కనెక్షన్లు, సరఫరాలో లోపాలు తదితర అంశాలపై నిరంతరం ప్రజలు వస్తుంటారు. అయితే విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో పాటు వినియోగదారులకు కూడా తాగునీరు అందించలేని పరిస్థితి రెస్కోలో నెలకొంది. తాగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వతంగా నీటి ఫిల్టర్లు ఏర్పాటు చేసి దాహం తీర్చాలని వినియోగదారులు విన్నవించారు. స్థానిక టిడిపి పెద్దలు ఈ సమస్యపై చొరవ తీసుకొని నీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

ప్రజాశక్తి- వి కోట/పలమనేరు: ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆదేశించారు. ప్రధానంగా ఉద్యాన శాఖ అమలు చేస్తున్న పథకాలు ఈ ప్రాంత రైతులకు సక్రమంగా చేరడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పలమనేరులోని తన కార్యాలయంలో ఆయన శుక్రవారం ఉద్యాన శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందుతున్న పలు పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన సమగ్రాభివృద్ధి మిషన్, రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన పథకాల ద్వారా అందుతున్న సబ్సిడీలు, పండ్ల తోటల విస్తరణ పథకంలో మామిడి, జామ, దానిమ్మ తదితర పంటలతో పాటు యంత్రాలకు అందిస్తోన్న రాయితీలను గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అదే విధంగా కోల్డ్ స్టోరేజ్, మినీ ట్రాక్టర్లు, పాలి హౌస్‌లు, ప్యాక్ హౌస్‌లు, స్ప్రేయర్లలను నియోజకవర్గంలోని ఎంతమంది రైతులకు ఇచ్చారనే వివరాలను సేకరించారు. ప్రభుత్వం ఎన్నో పథకాలను అందిస్తున్నప్పటికీ రైతులు వాటిని సద్వినియోగం చేసుకోకపోవడానికి గల కారణం రైతులకు వాటిపై సరైన అవగాహన లేకపోవటమేనన్నారు. కాబట్టి అధికారులు ప్రభుత్వ పథకాలను రైతులకు విపులంగా వివరించి ఈ ప్రాంత రైతన్నల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని చిత్తూరు జిల్లా విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్స్ ఎమ్మెల్యేకి విన్నవించారు. ముఖ్యంగా విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్లను మాతృ శాఖ అయిన పట్టు పరిశ్రమ శాఖలో విలీనం చేయడంతో పాటు ప్రమోషన్లను కల్పించాలని వారు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలమనేరు, పుంగనూరు ఉద్యాన శాఖ అధికారులు లక్ష్మీ ప్రసన్న, వరప్రసాద్, పట్టు పరిశ్రమ శాఖ ఏడి కిషోర్ నాయక్, విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్ నవీన్ బాబు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రైలు కిందపడి యువకుడు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడిపల్లి: రైలు కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో వెలుగుచూసింది. వివరాలు.. మండలంలోని మిట్టూరు గ్రామానికి చెందిన యువకుడు మునిరాజు(34) శుక్రవారం గుడుపల్లి రైల్వే గేట్ సమీపంలో ప్రమాదవశాత్తు బెంగళూరు నుంచి చెన్నై వెళుతున్న ట్రైన్ ఢీకొంది. మునిరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: బాల్య వివాహాలను నిర్మూలించడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తున్నదని రియల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామారావు తెలిపారు. శుక్రవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జాతీయ బాల్ వివాహ్ ముక్త్ భారత్ అనే ప్రచార కార్యక్రమాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి ప్రారంభించారని ఇందుకు గాను తమ సంస్థ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో తమ సంస్థ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో రొంపిచర్ల విద్యార్థి విజేత

ప్రజాశక్తి-రొంపిచర్ల: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో రొంపిచర్ల మండల కేంద్రంలోని బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుకుంటున్న మేఘన విజేతగా నిలిచింది. సీనియర్ విభాగంలో ఖోఖో జట్టుకు కెప్టెన్‌గా రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహం వల్లే పోటీల్లో రాణించగలిగానని మేఘన తెలిపింది. ఈ సందర్భంగా మేఘనను ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, పిఈటి శ్రీవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు అభినందనలు తెలిపారు.

మొక్కలు, ఇనుపకంచె వితరణ

ప్రజాశక్తి-సదుం: సదుం మణికంఠ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జెడ్పీ ఉన్నత పాఠశాలకు మొక్కలు, ఇనుపకంచెను శుక్రవారం వితరణగా ఇచ్చారు. రూ.81వేల ఖర్చుతో లయన్స్ క్లబ్ సభ్యులు మొక్కలు అందించినట్లు హెచ్‌ఎం జయకుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ సంజీవరెడ్డి, రామ్మోహన్, మనోజ్ కుమార్ రెడ్డి, నాగరాజు, ఉపాధ్యాయులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



పద్మావతి నగర్‌లో పేరుకుపోయిన చెత్త

చెత్త తొలగించరా..?

ప్రజాశక్తి-విజయపురం(నగరి): నగరి పట్టణ పరిధి పద్మావతి నగర్‌లో రోడ్డుపై ఉన్న చెత్త తొలగించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వారానికి ఒక రోజు కూడా శుభ్రం చేయడం లేదని మండిపడుతున్నారు. కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇంటి పన్ను వసూళ్లలో మాత్రం ముందుంటారని దుమ్మెత్తిపోశారు. పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో మాత్రం వెనుక ఉంటారని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని చెత్తను తొలగించాలని కోరారు.

నమ్మబలికి.. నట్టేట ముంచారు!

- మీరైన కనకరించి ఆదుకోండి
- ఆర్‌డీవో ఎదుట బోయకొండ ఆలయ నిర్వాసితుల వేడుకోలు
- న్యాయం చేయాలని మొరపెట్టుకున్న బాధితులు

ఆర్‌డీవోకి వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

ప్రజాశక్తి-పలమనేరు: "గత వైసీపీ హయాంలో బోయకొండ ఆలయ పునరుద్ధీకరణ పేరిట బలవంతంగా అంగళ్లు తొలగించారు.. భూములను, ఇళ్లను దౌర్జన్యంగా కూలగొట్టారు.. ఉన్నఫలంగా ఖాళీ చేయించి కడుపులు మీదకొట్టారు.. వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తుంటే అక్కడి నుంచి వెల్లగొట్టారు.. కనీసం నష్టపరిహారం కూడా ఇవ్వకుండా బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారు.. మా దగ్గర లాక్కొని ఇతరులకు దారాదత్తం చేశారు.. నష్టపరిహారం ఇస్తామని మోసం చేశారు.. ఉన్న ఆదరవు పోగొట్టుకొని అధికారుల చూట్టూరా తిరగడం మా వంతైంది.. మీరైనా కనకరించి ఆదుకోండి మేడం" అంటూ బోయకొండ నిర్వాసితులు పలమనేరు ఆర్‌డీవో భవానీ ఎదుట మొరపెట్టుకున్నారు. శుక్రవారం పలమనేరు ఆర్‌డీవో కార్యాలయానికి చేరుకున్న వారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వ్యాపారాలు చేసుకొని జీవనం సాగిస్తున్న తమకు అన్యాయం చేశారని ఆర్‌డీవో ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల గడుస్తున్నా తమను పట్టించుకోకుండా తమ తగ్గర లాక్కున భూములకు ఇతరులకు అప్పజెప్పారని, అప్పటి నుంచి అధికారుల చుట్టూర తిరుగుతున్నట్లు వివరించారు. స్పందించి ఆర్‌డీవో ఈ విషయంగా సమగ్ర నివేదిక తెప్పించికొని, ప్రత్యక్షంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గంగాపురం గ్రామస్తులు జయప్ప, రెడ్డప్ప, హరి, గణేష్, పద్మ, సీతమ్మ, ఎల్లప్ప, వెంకటరమణ, మల్లమ్మ, రెడ్డమ్మ, పార్వతి పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

- ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజాశక్తి-పూతలపట్టు: క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుంది.. అదేవిధంగా విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ఆకాంక్షించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్‌తో అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో విద్యార్థులు రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉంటుందని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటిసి దేవికా, టీడీపీ మండల కన్వీనర్ దొరబాబు, మాజీ కన్వీనర్ చంద్రమౌళి, ఐరాల మండల కన్వీనర్ గిరిధర్ బాబు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, డిఎస్‌డివో బాలాజీ, ఎంఈవోలు మధుసూదన్ రెడ్డి, వాసుదేవన్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ లాక్‌లు ఏర్పాటు చేయాలి: ఎస్ఐ

ప్రజాశక్తి-రొంపిచర్ల: ప్రధాన ఆలయాల్లో స్మార్ట్ లాక్‌లు ఏర్పాటు చేయాలని ఎస్ఐ సుబ్బారెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో స్మార్ట్ లాక్‌ల గురించి వివరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆలయాలు, మసీదుల వద్ద భద్రతా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మండలంలో 106 ఆలయాలు, 11మసీదులు ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో 9 దేవాలయాలు, 5మసీదుల్లో సీసీ కెమెరాలు ఉండగా, మిగిలిన చోట్ల స్మార్ట్ లాక్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

N THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
O.S.No. 1051 of 2023

State Bank of India, Greamspet Branch, Rep., by its Chief Manager ..**Plaintiff**
-versus-
S.Vasu ....**Defendant**

SUIT SUMMONS TO DEFENDANT

To
S.Vasu S/o P.Subramanyam, D.No.4-61, Obanapalli Housing Colony, Mangasamudram, Chittoor, Chittoor District.

Sir, Please take notice that the plaintiff bank has filed the above suit against you for recovery of the amount. The said suit is posted to **20.12.2024** for your appearance. If you have got any objection you may appear on **20.12.2024 at 10.30** A.M. either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.

SRI M.SUBRAMANYAM REDDY,
Advocate for Plaintiff.
Chittoor, Dt.23-11-2024

IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
O.S.No. 102 of 2024

State Bank of India, Collectorate Branch, Rep., by its Branch Manager. ...**Plaintiff**
-versus-
New Friends Shoe Mart, Chittoor Rep., by its Proprietrix Bandi Sumathi ...**Defendant**

SUIT SUMMONS TO DEFENDANT

To
New Friends Shoe Mart, Chittoor Proprietrix Bandi Sumathi
W/o Subramanyam, D.No.2-25, OTK Road, Chittoor, Chittoor District.

Sir, Please take notice that the plaintiff bank has filed the above suit against you for recovery of the amount. The said suit is posted to **26.12.2024** for your appearance. If you have got any objection you may appear on **26.12.2024 at 10.30 A.M.** either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.

SRI M.SUBRAMANYAM REDDY,
Advocate for Plaintiff.
Chittoor, Dt.23-11-2024

IN THE COURT OF THE VIII ADDL. DISTRICT JUDGE OF CHITTOOR
O.S.NO. 35 OF 2024

Between:
Smt. Ananthaneni Lakshmi ...**Plaintiff**
And:
M.Ravi Kiran ..... **Defendant**

SUIT SUMMONS TO DEFENDANT

M.Ravi Kiran, S/o Late M. Bala Krishna, R/at D.No. 22-949/1, Muraganipalli, Chittoor Town, Mandal & District. 517001,

Sir, Please take summon that the above suit filed by plaintiff against you to receive the balance sale consideration amount under the agreement of Sale dt.16-03-2024 and to execute a regular registered sale deed by conveying the plaint schedule property in favour of plaintiff and for other for your reliefs and the above case stands posted on **06-01-2025** appearance. If you do not appear on the above date at **10.30 A.M.** either in person or through an advocate, the matter will be decided exparte.

Sd/-V.RAMANARAYANA REDDY,
Advocate for the Plaintiff.
Chittoor, 28-11-2024

పేదలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం

బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ సురేష్ బాబు

ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సంస్థ అధినేత, ఆ సంస్థ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ సురేష్ బాబు అన్నారు. శాంతిపురంలోని మండల వ్యవసాయ కార్యాలయం ఎదురుగా నూతనంగా బిఆర్‌డి క్లినిక్‌ను ప్రారంభించమని ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఈ క్లినిక్‌లో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, కడుపు నొప్పి, షుగర్ పరీక్షలు, సంతానం లేని వారికి ప్రత్యేక చికిత్స, నెలసరి సమస్యలు, ఐయుఐ, సాధారణ కాన్పులు, నొప్పి లేని కాన్పులు, చెవి, ముక్కు, గొంతు కు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని చూడబడును. సీనియర్ గైనకాలజిస్ట్ డా. హరిత మండవ గారు శాంతిపురం బి.ఆర్.డి క్లినిక్ నందు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒకరు వినియోగించుకోవాలని అలాగే అతి తక్కువ ధరకే ప్రైవేఒటివ్ హెల్త్ ప్యాకేజీ సౌకర్యం అందుబాటులో ఉన్నాయని డా. బి ఆర్ సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

‘పెండింగ్ టీఏ, డీఏలు మంజూరు చేయాలి’

ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ, మినీ అంగన్వాడీ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న టిఏ, డిఏలను వెంటనే మంజూరు చేయాలని ఫోరం ఫర్ అంగన్వాడీ, వర్కర్స్ అండ్ మినీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి డిమాండ్ చేశారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేరు పట్టణంలో గల కార్యాలయంలో చిలకమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ 2017 నుండి ఇప్పటివరకు మెయిన్ వర్కర్లకు, మినీ వర్కర్లకు టీఏ, డీఏ మంజూరు చేయకపోవడం చాలా దారుణమన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు పోషించుకోలేక తమపై ప్రభుత్వం పని భారం మోపిన తట్టుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. టివి, డీఏల కోసం ఎన్నో ఏళ్ల నుంచి ప్రభుత్వాలు దృష్టికి తీసుకొచ్చిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్కర్లకు, మినీ వర్కర్లకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు.

చిలకమ్మ మాట్లాడుతూ మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లతో సమానంగా హెల్పర్లు లేకుండా కష్టపడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు మునుపు అంగన్వాడీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. మినీ అంగన్ వాడీలను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వారికి హెల్పర్లు అపాయింట్మెంట్ చేయాలన్నారు. అదే విధంగా అంగన్వాడీలకు ఇళ్ల స్థలాల కోసం నెంబర్ 7ను అమలు పరచి ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

మరుగు దొడ్లను వినియోగించండి

మరుగు దొడ్ల వాడకంపై మానవ హారం ఏర్పాటు చేసిన విద్యార్థులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రతి ఒక్కరూ మరుగు దొడ్లను వినియోగించాలని, బహిరంగ మలవిసర్జన నేరమని, వాటి వల్ల పారిశుధ్యం లోపించి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యూస్ ఐఈసీ జిల్లా కన్సల్టెంట్ శాంతి మాట్లాడుతూ బహిరంగంగా మల, మూత్రాలు విసర్జన చేయడం వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ మరుగు దొడ్ల నిర్మాణం చేసుకుని మరుగు దొడ్లను వినియోగించుకుని పారిశుధ్యమెరుగుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఉమాశంకర్, మండల కోఆర్డినేటర్ ఏకాంబరం. ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ సెంటర్ ప్రారంభం

ప్రధానమంత్రి విశ్వకర్మ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- కుప్పం టౌన్: ప్రధానమంత్రి విశ్వకర్మ నైపుణ్య సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్, పాల్గొని ప్రారంభించారు. శుక్రవారం స్థానిక కెనరా బ్యాంక్ సమీపంలో ప్రధానమంత్రి విశ్వకర్మ నైపుణ్య అభివృద్ధి సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం నైపుణ్య అభివృద్ధి, వ్యాపార అభివృద్ధి కోసం చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద రూ.3లక్షల వరకు ఎలాంటి హామీ లేకుండా రుణాన్ని అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, కౌన్సిలర్ సోమశేఖర్, సత్యేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు ఎమ్మెల్యేకు విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్ల వినతి

ప్రజాశక్తి-పలమనేరు: తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని చిత్తూరు జిల్లా విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్స్ పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి విన్నవించారు. పలమనేర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం వారు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లను మాతృ శాఖ ఆయన పట్టు పరిశ్రమ శాఖలో విలీనం చేయడంతో పాటు ప్రమోషన్లను కల్పించాలని కోరారు. ఇదివరకే వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామని, ప్రమోషన్ల విషయం ఏడాదిగా పెండింగ్‌లో ఉందని తమతో పాటు పనిచేస్తున్న ఇతర శాఖ వారికి ఇప్పటికే పదోన్నతులు కల్పించారని కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సోడిగానిపల్లిలో ప్రజా దర్బార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-గుడిపల్లి: సోడిగానిపల్లి పంచాయతీ వద్దకు-మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సోడిగానిపల్లి పంచాయతీలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(కడా) ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమత్, డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు. పంచాయతీల్లో ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 26 ప్రభుత్వ శాఖల క్షేత్ర స్థాయి నుంచి మండల, డివిజన్ స్థాయి అధికారులు, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

వరిపైరుపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: వరిపైరుపై ఏనుగుల గుంపు దాడులు చేసినట్లు నష్టపోయిన బాధిత రైతులు తెలిపారు. గురువారం రాత్రి మండలంలోని రవి, శంకర్, కాశి, మహా లింగం, సుందరం, ఢిల్లీ, బాబు, పిచ్చుండి, మణి, గోవిందస్వామి, సుబ్బయ్యకు సంబంధించిన వరి పైరులు మొత్తం ధ్వంసం చేశాయి. చేతికి అంది వచ్చే పంటను ఏనుగుల గుంపు నాశనం చేయడంతో భారీగా నష్టపోయామని దీనిపై అటవీ శాఖ సిబ్బంది స్పందించడం లేదని ప్రజా ప్రతినిధులు ఉన్నత అధికారులు రైతును ఎల్లవేళల ఆదుకుంటామని ప్రకటనలకే పరిమితమవుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన శూన్యమని దీనిపై ఉన్నతాధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకుని ఏనుగుల నియంత్రించేందుకు తగిన ఏర్పాట్లు చేసి రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరుకుంటున్నారు.

నేర నియంత్రణపై సమీక్ష

ప్రజాశక్తి-పలమనేరు: పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో నేర నియంత్రణపై డీఎస్పీ ప్రభాకర్ పోలీసులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు కేసులకు సంబంధించి విషయాలను చర్చించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.